


**నేడు సాగర్‌కు ప్రపంచ సుందరీమణులు**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 12 మే , 2025 | పేజీలు : 06

# ఆదాయ పన్నుకు పంగనామం ?

> **ఆదాయపన్ను మినహాయింపుకోసం కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రతి సంవత్సరం వారు ఫిబ్రవరి మాసంలో జీతాల బిల్లుతో పాటు ఆదాయపన్నుకు సంబంధించిన వివరాలను ఆదాయపన్ను శాఖ సమర్పించాల్సి ఉండగా పన్ను మినహాయింపుకోసం నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆదాయ పన్ను చెల్లించకుండా తప్పించుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఇలా చేస్తుండగా ట్రెజరీ అధికారులు ముడుపులు తీసుకుని ఎందుకు ఆమోదం తెలుపుతున్నారన్నా సందేహలు నెలకొన్నాయి దీనిపై ప్రత్యేక కథనం.**

### పన్ను మినహాయింపుకు అడ్డదారులు
### నకిలీ డాక్యుమెంట్లు సమర్పిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు
### ముడుపులు తీసుకుని ఆమోదం
### సూర్యాపేట జిల్లాలో వెలుగు చూస్తున్న అక్రమాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు ట్రెజరీకి ఆదాయపన్ను వివరాలను ప్రతి ఆర్థిక సంవత్సరం సమర్పించటం అందరికి తెలిసిందే. పన్ను మినహాయింపు కోసం అధిక వేతనం పొందుతున్న వారు దాని నుండి మినహాయింపు పొందేందుకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు, ఇన్స్‌రెన్స్ ప్రిమీయం చెల్లింపులు, పిల్లల చదువుల కోసం తెచ్చుకున్న లోన్లు, నెలనెల ఇంటి అద్దె చెల్లిస్తున్నట్లు ఖర్చులు చూపుతూ ట్రెజరీకి లెక్కలు సమర్పిస్తున్నారు. ఇందులో కొంత మందివి కొంతమేరకు వాస్తవమైనైన మరికొంతమంది తప్పుడు డాక్యుమెంట్లను పెట్టి వివరాలు జత చేసి ఆదాయపన్నుకు పంగనామం పెడుతూ మినహాయింపు పొందుతున్నారు. సొంత ఇల్లు ఉన్న వారు అద్దెకు ఉంటున్నట్లు, తమ పిల్లలు ఉన్నత చదువులు చదవకున్నా వారి కోసం బ్యాంకుల్లో లోన్లు తీసుకున్నట్లు, ఇంకొంతమంది ఇన్స్‌రెన్సూ ప్రిమీమం చెల్లించకున్నా, చెల్లిస్తున్నట్లు నకిలీ రసీదులు పెడుతూ ఆదాయపన్ను శాఖను బురిడికొట్టిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్ల తయారి కోసం కొంతమంది బ్రోకర్స్‌లను సంప్రదించి పన్ను ఎగవేతకు డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారు. ఒక ఉద్యోగికి నెలకు రూ.1.50 లక్షల జీతం వస్తే మినిమం సదరు ఉద్యోగి రెండు నెలల వేతనం పన్ను చెల్లించాల్సి వుంది. ఇంత ప్రభుత్వానికి చెల్లించేందుకు ఇష్టపడ ని కొంతమంది ఉద్యోగులు ఇలా తప్పుడు పత్రాలు సృష్టించి ఆదాయపన్ను మినహాయింపు పొందుతున్నారు.

**డాక్యుమెంట్ ఆమోదానికి ఐదువేలు...?**

ఉద్యోగ, ఉపాధ్యాయులు సమర్పించిన ఆదాయపన్ను వివరాల డాక్యుమెంట్స్ ఆమోదానికి ఆదాయపన్ను శాఖలో పనిచేస్తున్న అధికారులు ఐదువేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయులు తాము పన్ను మినహాయింపు కోసం నకిలీ డాక్యుమెంట్ల ఆమోదానికి ఐదువేల రూపాయలు ఇచ్చాము మీరు ఇచ్చారంటూ తోటి ఉద్యోగులకు ఫోన్ చేసి తెలుసుకుంటున్నారు. ఉన్నతాధికారులకు చేతికి మట్టి అంటకుండా కిందిస్థాయి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పురమాయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరువేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉండగా ఇందులో పన్ను చెల్లించేవారు ముడువేల మందికిపైగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారం తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల పరిధిలోనే ఎక్కువగా సాగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఈ విషయమై ట్రెజరీ అధికారులను వివరణ కొరగా తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడతాలేదని, గిట్టని వారు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆదాయపన్నుకు పంగనామం పెడుతున్న వారి ఆట కట్టించి ప్రభుత్వ ఆదాయానికి ఆదాయం చేకూరేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.





## టిఎస్ ఎఫ్‌సెట్ ఫలితాల్లో రేస్‌కు ర్యాంకుల పంట

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన టిఎస్ ఎఫ్ సెట్ ఫలితాల్లో పట్టణంలోని రేస్ ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పంట పండిఇంచారు. ఎఫ్ సెట్ విభాగంలో కళాశాలకు చెందిఇన తిప్పన రోహిత్ రెడ్డి 1302, పోసాని వంశీ 1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్ట మూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871, కుసుమ విక్షిత కుమార్ 4921, జనగాం ఓజస్వి 5472, సయ్యద్ హుజూఫా 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంట 6635, షెక్ అజూం 7731, శివజ్యోతి 7840, షెక్ సమీర్ 8656, బాణోతు మధుప్రసాద్ 8934, సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగంలో సన్నప రెడ్డి సిరి 8245, మహ్మద్ మోహిసిన్ 9745 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి ఇంజనీరింగ్, మెడికల్ విభాగంలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అత్యుత్తమ ర్యాంకులు సాధించేలా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు.

## సృష్టిలో తల్లి ప్రేమను మించింది ఏమీ ఉండదు

### ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**ప్రజాపక్షం/నల్లగొండ (దామరచర్ల):** సృష్టిలో తల్లిని ప్రేమను మించింది ఏమీ ఉండదని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.మదర్స్ డే సందర్భంగా ఆదివారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం దిలావూర్పూర్ గ్రామ పరిధిలోని కేతావత్ తండాలో తన తల్లి కేతావత్ హాషా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానమని అన్నారు. ముఖ్యంగా అమ్మ లేకపోతే జననం లేదు..గమనం లేదు.ఈ లోకంలో ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లేనని కొనియాడారు పుట్టినప్పటినుంచి నడక నేర్పే వరకు ప్రతి అడుగులో అమ్మ పాలు పంచుకుంటుందని అన్నారు. ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు సమానమైనది మరొకటి లేదని స్పష్టం చేశారు.చిన్నప్పటి నుంచి తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు.తన తల్లిదండ్రులు కేతావత్ వీర్యా నాయక్ హాషా కష్టపడడం వల్లనే తాను ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురిజ రామచంద్రం

**ప్రజాపక్షం/మునుగోడు:** అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం కోరారు. శనివారం రాత్రి పలివెల గ్రామ శాఖ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు మొదటగా బస్టాండ్ సెంటర్లో గల పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం సిపిఐ పోరాడుతుందని అన్నారు. నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు పెన్షన్లు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సంక్షేమ పథకాల ఎంపికలో అధికారులు అనర్హులను గుర్తిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత గంజాయి, కొకైన్ లాంటి మత్తు మత్తుకు బానిస అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు వీటిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశానికి




నాతి నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ జడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మాజీ ఎంపీపీ మాధగోని సాయిలు, గ్రామ శాఖ కార్యదర్శి గోస్కొండ కృష్ణయ్య,సహాయ కార్యదర్శి ఆనగంటి నరసింహ, వెంకన్న,మాధగోని మల్లయ్య, గోస్కొండ మల్లేష్,మోహన్ రెడ్డి, నరసింహ,యాదయ్య, కృష్ణయ్య ఉన్నారు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

**ప్రజాపక్షం/మునగాల:** వేసవి సెలవుల్లో ఇంటివద్ద ఉంటే పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు చదువుల భారం తగ్గిపోయి సెలవుల్లో హాయిగా గడపడానికి చెరువులు, క్వారీలు, కాలువల్లో ఈతకు వెళ్తుంటారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వొద్దన్నారు. ఎండల్లో బయటికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈత నేర్చుకునేందుకు వెళ్తే పెద్దవాళ్లు వారి వెంట ఉండాలన్నారు. సరదాలకు పోయి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని తెలిపారు.

# వేసవి శిక్షణా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : ఈనెల 15 నుండి 15 రోజులపాటు వేసవి శిక్షణ కార్యక్రమాలు 6వ తరగతి నుండి 9వ తరగతి పూర్తయిన విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అడ్డగూడూరు మండల విద్యాధికారి ఎన్.సబితా కోరారు. వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ అవుట్ డోర్ క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్ చిత్రలేఖనం విభాగాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డగూడూరు ప్రధానోపాధ్యాయులను సంప్రదించి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# మిత్రుడికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తమతో పాటు చదువుకున్న బాల్యస్నేహితుడు తండ్రిని కోల్పోయి ఇబ్బందులో ఉండగా అతనితో కలిసి చదువుకున్న 2006 2007 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆదివారం రూ.33 వేల ఆర్థిక సహాయం అందజేశారు. చౌళ్ళరామారంకు చెందిన తోట నవీన్ అదే గ్రామాలోని జెడ్పీ పాఠశాలలో చదువుకున్నాడు. నవీన్ తండ్రి క్రిష్టయ్య ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందాడు. నవీన్ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వారు రూ.33 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమతో పాటు చదివిన స్నేహితులకు ఏ ఇబ్బందులు వచ్చినా తాము ఆదుకుంటామని తెలిపారు.

# మాతృ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో సామాజికవేత్త, పాస్టర్ ధీరావత్ హన్యా నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ధీరావత్ రమాబాయిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాతృమూర్తులకు అన్నదానం చేశారు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అలివేలు, కోటమ్మ, సుధారాణి, మంగమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తేనే విజయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : నాణ్యత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యతోపాటు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తేనే జీవితంలో విజయం సాధించగలరని ప్రముఖ సైకాలజిస్ట్, స్టూడెంట్ కౌన్సిలర్ సింధు చిట్టబోయిన విద్యార్థులకు మోటివేషన్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశముఖి గ్రామం విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యంఅనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని అండర్స్టాండింగ్ ఆఫ్ ఆటిట్యూడ్ అనే అంశంపై విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలను అందించారు. ఆలోచనల పరిమితులను గుర్తించడం, ఇతరుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. ఒత్తిడి తగ్గించడంలో సహాయపడే డీప్ బ్రీతింగ్ రిలాక్సేషన్ టెక్నిక్‌ను విద్యార్థులకు నేర్పించారు. ఆలోచనలే మన భవిష్యత్తును నిర్దేశిస్తాయనీ కాబట్టి సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవడం చాలా ముఖ్యమని ఆమె పేర్కొన్నారు.

# ప్రణవికి స్టేట్ 342 ర్యాంక్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ అడ్మిషన్ల కోసం నిర్వహించే టీజీఈఏపిసెట్ 2025 సంవత్సరానికి గాను ఆదివారం ప్రకటించిన ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి బీసీ కాలనీకి చెందిన దావత్ ప్రణవి 342 స్టేట్ ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచింది. బోటనీ 31.67, జువాలజీ 24.35, ఫిజిక్స్ 18.25, కెమిస్ట్రీ 25.06 మొత్తం 99.35 మార్కులతో రాష్ట్రవ్యాప్త ర్యాంకును పొందింది. వ్యవసాయ, ఫార్మసీ కోర్సు చదివి పట్టభద్రులై సంబంధిత శాఖలో ఉన్నత ఉద్యోగం సంపాదించేందుకు రాసే ప్రతిష్టాత్మక ఈ ఎంట్రన్స్‌లో దాదాపు లక్షకు పైగా హాజరయిన పరీక్షలో త్రీ డిజిట్ ర్యాంకు సాధించడం అభినందించదగిన విషయమని ప్రశంసిస్తున్నారు. కాగా ఈ విద్యార్థి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ గౌలిదొడ్డి రంగారెడ్డి కళాశాల ఇంటర్మీడియట్లో 973 మార్కులు సాధించడం తమ ఉత్తమ ప్రతిభకు మరో విశేషం. తల్లిదండ్రులు దావత్ వేణు శ్రీలత లు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారు మగ్గం నేస్తూ వచ్చిన కూలి డబ్బులతో తమ కూతురిని ఉన్నత విద్యావంతురాలిగా తయారుచేసి మంచి ఉద్యోగం సాధించేందుకు పట్టుదలగా చదివిస్తున్నామని తమ కూతురు మంచి ర్యాంకు సాధించడం పట్ల ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి



sతెలంగాణాలో ఈ విద్యా సంవత్సరం నుంచైనా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పోరేట్ మాఫియా దోపిడిని అరికట్టడంలో నేటికీ ప్రభుత్వాలు విఫలమవయ్యాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకునే అవకాశం ఈ రాష్ట్రంలో లేకుండా పోయిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అడ్మీషన్ల పేరుతో పెద్ద మొత్తంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, దీంతో తల్లిదండ్రులు అప్పులు చేసి తమ పిల్లల్ని చదివించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో జయరాజ్, మురళీయాదవ్, ఉపేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ వండర్స్ మిత్రమండలి అన్నదానం

**ప్రజాపక్షం/కోదాడ:** సెవెన్ వండర్స్ మిత్రమండలి సభ్యుల సహకారంతో స్వర్ణ భారతి టారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తమ మిత్రుడు కోటేశ్వర స్వామి ఇటీవల మరణించడంతో ఆయన జ్ఞాపకార్థం 200మంది పేదలకు తమ సెవన్ వండర్స్ మిత్రమండలి సభ్యులు సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్టు గౌరవ సలహాదారులు పందిరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు యాద సుధాకర్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, సాయి, కొత్తూరి శ్రీనివాసరావు, రాంమూర్తి, వంగవీటి రామారావు, పైడిమర్రి సుధాకర్, నారాయణ, శంకర్ రావు, ఆగిర్ మధు, చల్లా అశోక్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాసరావు, సతష్, ప్రసాద్, అశోక్, సునీత, రేఖ, రాణి పాల్గొన్నారు.





# ఇంజనీరింగ్‌లో దీక్షిత్ సత్తా

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని పాత ఊరుకు చెందిన నల్లగాసు శ్రీనివాస్ ఈదమ్మ దంపతుల కుమారుడు నల్లగాసు దీక్షిత్ ఆదివారం వెలువడిన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో 3531 ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. దీక్షిత్ పదవ తరగతి వరకు స్థానిక శ్రీ కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, ఇంటర్ హైదరాబాద్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో చదివాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో తాను ర్యాంక్ సాధించినట్లు దీక్షిత్ అన్నారు. ర్యాంక్ సాధించడంతో తల్లిదండ్రులు, పాత ఊరు కాలనీ వాసులు దీక్షిత్‌ను అభినందించారు.

# 13న సిపిఐ మండల మహాసభ




**ప్రజాపక్షం/ నాంపల్లి:** ఈనెల 13న వడ్డేపల్లిలో జరిగే సిపిఐ మండల 15వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఊరు పక్క వెంకటయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. మండల మహాసభకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సభ్యులు,మాజీ ఎంఎల్ ఏ పల్లా వెంకట రెడ్డి,జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభకు మండలంలోని వివిధ గ్రామాల సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

# మాతృ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు బాల భవన్‌లో సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించడం అభినందనీయమన్నారు. వేసవిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నృత్య, సంగీతం, వాయిద్యంలో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టు అనంతుల రవి, అభివృద్ధి కమిటీ సభ్యులు హమీద్ ఖాన్, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు వెన్న కవిత, డాక్టర్ అశోక్, సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి, దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమ, అనిల్, వీరయ్య, పద్మ పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల పూజలు



**ప్రజాపక్షం/భువనగిరి** : భారత త్రివిధ దళాల్లో వున్న సైనికులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని, వారు ఆరోగ్యాంగా వుండి దేశ రక్షణలో శక్తి వంచన లేకుండా పోరాటం చేయాలనీ భువనగిరి పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత దక్షిణేశ్వర స్వామి, శ్రీ కన్యకాపరమేశ్వరి, శ్రీ రామ భక్త భజన మండలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నపురం శ్రీశైలం, మంచుకంటి వెంకటేశం, జిల్లా వెంకటరమణ, ఎర్రం రాజాశంకర్, చీకటిమల్లా రాములు, బిజ్జాల మహేష్, ఆకుల రమేష్, గజ్జెల సంతోష్, వాస నరసింగ్, పబ్బతి సురేందర్, సుధగాని సతీష్, కడారి కృష్ణ,సోమిగారి రాజేష్, కొల్లోజు సతీష్ , ఏనుగు సతీష్ రెడ్డి, దొంత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లి కానుక అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని సంతోష్‌నగర్ 25వ వార్డుకు చెందిన చాకలి నరసింహా పద్మ దంపతుల కుమార్తె మంజుల వివాహం సందర్భంగా ఆదివారం వార్డు ఇన్‌చార్జి గోదాల జానకిరాంరెడ్డి, బీఎల్‌ఆర్ బ్రదర్స్ 250 మందికి సరిపడా సరుకులు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుకులకు సహాయం అందించడంలో బీఎల్‌ఆర్ బ్రదర్స్ ఎల్లప్పుడు ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో బెజ్జం నాగరాజు, రాథోడ్, దేప సైదిరెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో పూజలు




**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని కాటేపల్లిలో మన దేశ సరిహద్దులో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్‌లో జవాన్లకు విజయం చేకూరాలని కోరుకుంటూ గ్రామ ప్రజల సమక్షంలో రాములవారి గుడి దగ్గర ఆర్మీ జవాన్ల శ్రేయస్సు, శక్తి విజయం కోసం పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి మాజీ సైనికులు ఏనుగు బాలకృష్ణారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ మంత్రి రాజు, పచ్చిమట్ల హరికృష్ణ, పల్లపు కరుణాకర్, బురెడ్డి జన్మేజయ, పచ్చిమట్ల నర్సయ్య, పచ్చిమట్ల రాములు, వల్లాల సురేష్, దాసం నాగరాజు, వల్లాల నరేష్, గంధముల నాగరాజు, వల్లాల నాగరాజు, వడ్లకొండ సాయి కిరణ్ వల్లాల బాల మల్లేష్ గ్రామ ప్రజలు మరియూ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండలోని మహాలక్ష్మీ మహిళ వృద్ధాశ్రమంలో ఆదివారం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, అధ్యక్షురాలు సంధ్యారెడ్డిలు సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధాశ్రమంలోని మహిళలకు అంతర్జాతీయ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణకిషోర్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, సురేష్, సుజిత్, విజయలక్ష్మి, సన్నీ, రవి, శేఖర్, క్రాంతి, ఆంజనేయులు, ఖాజా, సురేష్, వెంకటేష్, జానకి, మురళి, ప్రవీణ్, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## రమావత్ కనీలాల్ విగ్రహఆవిష్కరణ



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తండ్రి కీర్తిశేషులు రమావత్ కనీలాల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్వగ్రామం దేవరకొండ మండలం రత్యతండాలో ఏర్పాటు చేసిన కనీలాల్ విగ్రహాన్ని మాజీ మంత్రి, సూర్యపేట ఎంఎల్‌ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ రవీంద్రకుమార్‌తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రమేష్‌నాయక్, బిల్యానాయక్, కిషన్‌నాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యానాయక్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనోద్దిన్, వివిధ పార్టీల నాయకులు, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 255 రోజులుగా బాటసారులకు 'మనం' అన్నదానం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండలకేంద్రానికి చెందిన వ్యాపారవేత్త సంఘం పాల డైరీ డిస్ట్రిబ్యూటర్ రాధారపు రమేష్ విజయల పెళ్ళి రోజును పునస్కారించుకుని మనం స్వచ్చంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు , బాటసారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు నిస్సహాయకులకు అన్నదానం చేయడమంటే ఎంతో కృషి, పట్టుదలతో పాటు దేవుని అనుగ్రహం కూడా ఉండాలని, చిన్న వయస్సులోనే సేవా సంస్థను స్థాపించి పేదల ప్రజల ఆకలి తీర్చుతున్న దైద నాగరాజు సామాన్య వ్యక్తిగా కాకుండా ఒక సంస్థగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అన్నదాన సేవా కార్యక్రమాలు మొదలు పెట్టి 255 పూర్తి చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. అంతేకాకుండా ఇటీవల అమెరికా దేశంలోని యూనివర్సిటి నుండి నాగరాజు చేస్తున్న సేవలకు అవార్డు ను ప్రధానం చేయడంతో కూడా నార్కట్‌పల్లి పట్టణాన్ని జాతీయ స్థాయిలో పలికించిన గౌరవం ఆయనకే దక్కిందన్నారు. ఇటువంటి సేవకార్యక్రమంలో అన్నదానం చేసే పుణ్యకార్యమునకు అవకాశం కల్పించిన నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కెహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన మోత్కూర్ శంకరయ్య, మంటిపల్లి సాయిలు మృతి చెందగా బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి శంకరయ్య కుటుంబానికి రూ.5000, సాయిలు కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, అంబోజు నాగయ్య, కంబాలపెల్లి సురేందర్, యాదవ సంఘం అధ్యక్షులు మంటిపెల్లి వెంకటేష్, గుణవేణి స్వామి, గోరిపెల్లి మల్లారెడ్డి, నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి, మేడి రవి, పెసరకాయల నర్సిరెడ్డి, జన్నపాల శేఖర్, కొమ్ము ముత్తయ్య, మచ్చగిరి రాజు, సతీష్, దండు శశి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె కరపత్రాల విడుదల

**ప్రజాపక్షం/చిట్యాల:** కార్మికులను బానిసలుగా మార్చే 4 కార్మిక నియమ నిభందనలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న దేశ వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ కార్మిక లోకానికి విజప్తి చేశారు. సమ్మెకు సంభందించిన కరపత్రాలను ఆదివారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజీజ్, కొండ్రెడ్డి నర్సింహ్మా, అవిశెట్టి క్రిష్ణ, గునగంటి కృష్ణయ్య, పుల్లెంల యాదయ్య, పి కృష్ణ, జడల ఊషయ్య, శివ, రవిందర్‌రెడ్డి, అంజయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.





## నూతన దంపతులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు నేనావత్ రాంబాబునాయక్ కుమారుడు నేనావత్ అఖిల్ వివాహం ఇటీవల లావణ్యతో జరిగింది. ఆదివారం మండల పరిధిలోని రాంబాబునాయక్ స్వగ్రామం గుడితండాలోని వారి నివాసానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డిలు వెళ్ళి నూతన దంపతులను ఆశీర్వదించి, వివాహా శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఓంకార్ శతజయంతి ప్రారంభ సభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూరు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసన సభ్యులు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శత జయంతి ప్రారంభ సభను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షెక్ నజీర్‌లు తెలిపారు. ఆదివారం సభ ప్రారంభానికి హాజరు కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డికి ఆహ్వానంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభ సభకు ఎంసిపిఐయు పార్టీ జాతీయ కార్యదర్శి మద్దికాయల ఓంకార్, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్యలు హాజరవుతున్నారని తెలిపారు. సభకు ప్రజా తంత్రవాదులు, మేదావులు, కలువుల, కళాకారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## ఆత్మీయ సమ్మేళనాలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సిద్దార్థ తెలుగు మీడియం పాఠశాల 2002 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు, విజయమేరీ ఉన్నత పాఠశాల 2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యా సంస్థల అధినేత చిట్టేడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్నేహితులు బాల్యంతో పాటు జీవితంలో స్థిర పడిన తర్వాత కూడా కలిసిమెలసి ఉండి, కష్టసుఖాలలో వెన్నంటే ఉండాలని అన్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని స్నేహితులంతా ఉల్లాసంగా గడిపారు. ఆటపాటలతో సరధాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరధారెడ్డి, జార్జిరెడ్డి, జిన్నం రామ్మూర్తి, జోసేఫ్, రేజినా, తెరటిపల్లి వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, చక్రధర్, పూర్వ విద్యార్థులు అందుగుల ప్రవీణ్, అబ్దుల్ రహీమ్, శ్రీనివాస్, ఆనంద్, సైదులు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనం దుర్వినియోగం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి చెందిన గడ్డం శ్రీకాంత్ వివాహ కార్యక్రమానికి మాజీ డిసిసిబి చైర్మన్ టెస్‌కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయినప్పటికి ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు మాత్రం ఏమీ చేయడం లేదని, 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇంత వరకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేదని, మహలక్ష్మి పథకం అమలు కాలేదని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి 50 శాతం మాత్రమే పూర్తి చేశారని, కళ్యాణ లక్ష్మి కింద ఇస్తామన్న తులం బంగారం జాడలేదని విమర్శించారు. ప్రస్తుత ఎంఎల్‌ఏ మండలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలతో ప్రజా ధనం దుర్వినియోగం చేస్తుందని, నిధులను దుర్వినియోగం చేయకుండా ప్రజా, రైతు సంక్షేమానికి ఉపయోగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పురుగుల మచ్చగిరి, గణేష్, చందు, ప్రశాంత్ పాల్గొన్నారు.



# స్వార్థం లేనిది తల్లి ప్రేమ

**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని,. మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్ధే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు మరువవద్దని, వారిని కడదాకా కంటికిరెప్పలా కాపాడు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మి, నాయకులు కంచర్ల జమలయ్య, జి.వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరోచితుడు మధుసూదన్‌రావు

**సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బివిరాఘవులు**



ప్రజాపక్షం/కొణిజర్ల : శారీరకంగా బలహీనంగా మనకు కనిపించే వ్యక్తి సైద్ధాంతికంగా ఎంతో గొప్ప పట్టుదల కలిగిన మనిషి పోరాటాల్లో జంకు, భయం లేకుండా వీరోచితంగా పోరాటం చేయగలిగి ధైర్యసాహసం ప్రదర్శించగలిన వ్యక్తి సంక్రాంతి మధుసూధన్‌రావు అని సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. మండల పరిధిలోని లాలాపురంలో సిపిఎం సీనియర్‌నాయకులు సంక్రాంత్రి మధుసూధన్‌రావు సంస్మరణ సభ ఆదివారం సిపిఎం జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం అధ్యక్షతన జరిగింది. ఈసభకు ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఉద్యమాల్లో ఉన్న మనం ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని అటువంటి స్ఫూర్తికలిగిన కొంతమందిని కొత్తగా వ్యక్తులను మనం తయారు చేసుకొని ఉద్యమంలోకి తీసుకురావడం ఇప్పుడు మనం నిర్వహించాల్సిన కర్తవ్యం అని తెలిపారు. ఎన్ని సమస్యలు ఎన్ని ఉపద్రవాలు ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు వచ్చినా కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ అభివృద్ధికోసం మధుసూదన్‌రావు కృషిచేశాడని కొనియాడారు. కాలపరిస్థితులు బాగలేకపోయినా వాటిని ఎదిరించి పోరాడటం అనేది కమ్యూనిస్టు లక్ష్యం అని అన్నారు. అటువంటి లక్ష్య మధుసూదన్‌రావు లో ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం కేంద్రకమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం, కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్‌లాల్, సిపిఎం నాయకులు మండడపు సాయిబాబా, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, ఎం సుబ్బారావు, తాతా భాస్కర్‌రావు, కొప్పుల కృష్ణయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, తాళ్లల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, యాసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్‌జెసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఆర్‌జెసి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆర్‌జెసి డిగ్రీ కళాశాలలో 2000 2003 బియస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ సందడి చేశారు. ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. విద్యార్థుల్లా మారి డ్యాన్సులతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరై అనాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. తమ కళాశాల నుంచి ఇప్పటి వరకు 25వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసించారని వారిలో పలువురు వివిధ రకాల ఉద్యోగాల్లో స్థిరపడటం సంతోషంగా ఉందన్నారు. తమ కళాశాల విద్యార్థులు సేవా రంగంలో కూడా ముందుంటారని తెలిపారు. ఆర్‌జెసి అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఒరవడిని విద్యార్థులు కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్‌రావు, ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, పూర్వ విద్యార్థులు రామారావు, నాగమణి, చైతన్య, సుప్రియ, వెంకటేశ్వర్లు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఆందోళన వద్దు



**-రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం**
**-కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్**

ప్రజాపక్షం/ఖమ్మం : ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం జగన్నాథపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను రైతులకు , ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సబ్సిడీపై రైతులకు ట్రాక్టర్లు, పనిముట్లను ప్రభుత్వం అందించనుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే రైతు ప్రభుత్వమని ఆయన తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్, మంత్రుల లక్ష్యమన్నారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని చాలా సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తోటకూరి ప్రగతి, సత్తు వెంకటేశ్వర్లు, తూము కోటేశ్వరరావు, గజ్జి సూర్యనారాయణ, తోటకూరి హరీష్, ఎ. వెంకటేశ్వర్లు, తాళ్లూరి రమేష్, తన్నీరు పుల్లారావు, వంకాలయపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు

ప్రజాపక్షం/తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాదాపూర్, దత్తాయపల్లి, వీరారెడ్డిపల్లి పాఠశాలల్లో 6 నుండి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ తరగతులను ప్రభుత్వ పాఠశాల, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఎంతట మాలతి తెలిపారు. ఈ నెల 15 నుండి 15 రోజుల పాటు నిర్వహించే శిక్షణ శిబిరంలో యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్ (క్యారమ్, చెస్), డ్రాయింగ్ లాంటి తదితర అంశాలపై ఉదయం 8 నుండి 11 వరకు శిక్షణ ఉంటుందన్నారు. ప్రవేశం కొరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు

# బాల్యం నుండే జస్టిస్ లిటరసీ పరిజ్ఞానం



ప్రజాపక్షం/కోదాడ: బాల్యం నుండే జస్టిస్ లిటరసీ పరిజ్ఞానం అవసరమని స్టేట్ రిసోర్స్ పర్సన్ సైన్స్ అధికారి ఎస్కె జాఫర్, ప్రముఖ న్యాయవాది మేకల వెంకట్రావు అన్నారు. ఆదివారం పట్టణంలో రైజింగ్ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, జన విజ్ఞాన వేదిక సారధ్యంలో పిఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్లో బాల విజ్ఞాన సమ్మేళనం, వేసవి శిక్షణ శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయ సంబంధమైన విషయాలు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, జువైనల్ హోమ్, జువైనల్ కోర్టు, బాలికల సాధికారత టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందడం అంశాల జస్టిస్ లిటసి న్యాయ అక్షరాస్యత విషయాలను విద్యార్థులకు వివరించారు. మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఇన్‌ఛార్జీ ఉపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు ఎస్కె ఖజామీయా, బడుగుల సైదులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: టీజేఎస్ నల్లగొండ జిల్లా నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి కూతురు వివాహ మహోత్సవానికి హాజరైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ధర్మార్జున్, పల్లె వినయ్ ,యువజన నాయకులు సలీం పాషా,జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కార్యదర్శి పులి పాపయ్య, ధీరవత్ వీరనాయక్, కిరణ్ కుమార్,సైదా ఉన్నారు.

# చామల భానుచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/మోటకొండూరు : మోటకొండూరు మండల కేంద్రంలోని భానుచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు పెద్ద ఎత్తున వారి నివాసానికి తరలివచ్చారు. ఎంతో ఉత్సాహంగా కోలాహలంతో వారి నివాసంలో ఆర్గనిటిక్ ఓవర్సీస్ చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డితో కేక్ కట్ చేయించారు. అభిమానులు శాలువాతో సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తన ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు యువతకు తన వంతు సాయం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామల ఫౌండేషన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి, ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తుల శ్రీనివాస్‌కు జాతీయ స్థాయి ప్రథమ బహుమతి



ప్రజాపక్షం/నల్లగొండ (నకిరేకల్ ): చక్రవర్తుల రాధాకృష్ణ రావు సాహితీ వేదిక వరంగల్ వారు నిర్వహించిన అమ్మకు ప్రేమతో జాతీయస్థాయి లేఖా రచన పోటీలో నకిరేకల్ కు చెందిన ప్రముఖ కవి తుల శ్రీనివాస్ ప్రథమ స్థానం సాధించారు. ఈ మేరకు నిర్వాహకులు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రథమ బహుమతిగా 5116 రూపాయల నగదు బహుమతి శాలువా మెమెంటోతో సత్కారం ఉంటుందని వారు పేర్కొన్నారు. త్వరలో వరంగల్లో జరిగే సభలో శ్రీనివాస్ ఈ బహుమతి అందుకోనున్నారని పోటీ నిర్వాహకులు చక్రవర్తుల శ్రీనివాస్ డాక్టర్ మడత భాస్కర్ తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన తుల శ్రీనివాస్ ను కవులు మునాసు వెంకట్, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, సారంగి వెంకన్న, భానుశ్రీ కోత్వాల్ తదితరులు అభినందించారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం, ఇల్లందు నియోజక వర్గాల్లో పర్యటించి పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. ఆదివారం ఖమ్మం జహీర్‌పుర నందు బంగారు మైసమ్మ గుడి వార్షికోత్సవ కార్యక్రమంలో పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. రఘునాథపాలెం మండలం పంగిడి, మంగ్యా తండా, రాంక్యాతండా, వాంకుడోత్ తండా నందు జరిగిన వివాహ వేడుకల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలం దాసుతండా లో ఇల్లందు మాజీ ఎంఎల్‌ఏ హరిప్రియ నాయక్ సోదరుడు పుల్‌సింగ్ కుమార్తెల వివాహ వేడుకలకు పువ్వాడ అజయ్‌కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరునాయక్, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఆర్‌జెసి కృష్ణ, సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, మాజీ సర్పంచులు మెంటెం రామారావు, చెరుకూరి ప్రదీప్, కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు, దోన్‌వాన్ రవి సరస్వతి, దండా జ్యోతిరెడ్డి, నాయకులు వల్లభనేని రామారావు, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మించాలని గ్రామస్తుల ఆందోళన




ప్రజాపక్షం/భద్రాచలం : తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గ్రామస్తులు రోడ్డుపై ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు నాయకులతో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ, మండలంలోని డి కొత్తగూడెం, చిన్నార్లగూడెం ఆర్‌అండ్‌బి రోడ్డు గత 15 సం.క్రితం నిర్మించారని, రోడ్డు పూర్తిగా పాడై ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు ఇటుగా కన్నెత్తి చూడక పోడం దుర్మార్గం అన్నారు. ఈ దారిలో రావాలంటే ఇబ్బందిగా ఉందని, రైతులు పొలాలు వెల్లేందుకు అగచాట్లు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవచూపి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేసిన వారిలో తెల్లం పెద్ద ముత్తయ్య, కుర్సం లక్ష్మయ్య, కురసం కామరాజు, తెల్లం భద్రయ్య, తెల్లం వీరభద్రం, గుండి నర్సింహారావు, కారం రామకృష్ణ, మంగరాజు, రమాదేవి, రమణ, కామమ్మ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి




ప్రజాపక్షం/ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు, సీపీఐ జిల్లా నాయకుడు దేవరకొండ శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటైన అఖిలపక్ష, ఆదివాసీ సంఘాల నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడారు. చత్తీష్‌ఘడ్‌లో 5వషెడ్యూల్ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదలను ఆదానీ, అంబానీ, కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించి బలవంతంగా ఆదివాసీలను ఖాళీ చేయుంచేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను, మావోయిస్టులను హత్యచేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం కర్రెగుట్టలో కాల్పులను విరమించి సైన్యాన్ని వెనక్కు రప్పించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈనెల13న ఇల్లెందులో అఖిలపక్షాలు, ఆదివాసీ సంఘాలు నిర్వహించే ప్రదర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, కాంగ్రెస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, సీపీఎం జిల్లా నాయకుడు అబ్దుల్ నభీ, తెదేపా పట్టణ అధ్యక్షుడు ముద్రగడ వంశీ, తుడుందెబ్బ జాతీయ నాయకుడు రమణాల లక్ష్మయ్య, ఆల్ ఇండియా ట్రైబల్ ఫొరం రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు, ఎన్డీ నాయకులు కె.సారంగపాణి, డి.ప్రసాద్, కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నర్సింహారావు, సీపీఎం మండల నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల ఐక్యతతో సమ్మెను జయప్రదం చేద్దాం



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : ఈనెల 20వ తారీకు జరగనున్న జాతీయ కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం కోసం ఏఐటియుసి సిఐటియు, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, టియుసియు, కార్మిక సంఘాల సమావేశం ఆదివారం శేషగిరి భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కార్మికులకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తున్న తీరును తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 20వ తారీకు జరిగే సమ్మె అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్ ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమ్మలయ్య, వాసిరెడ్డి మురళి, సిఐటియు నాయకులు వీరన్న, రమేష్, నాయకులు టియుసి నాయకులు సీతారామయ్య, నాయకులు కాలం నాగభూషణం విజయలక్ష్మి, మర్రి కృష్ణ, కృష్ణయ్య, కిష్టాపూర్ రమణమూర్తి, బాలాజీ, అబ్బులు, పాష, మండే హనుమంతరావు, వీర్ల మల్లేష్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్‌ఆర్ విజయ దుందుభి




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్‌ఆర్ కళాశాల రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయ దుందుభి మ్రోగించిందని ఎస్‌ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ వరదరెడ్డి తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో ఎస్‌ఆర్ కళాశాల విద్యార్థులు సాయికిరణ్ 200, తేజస్విని 669, హర్షవర్ధన్‌రెడ్డి 676, నికిత 1208, తిరుమలాచారి 1409, గాంధీ 1767, వినోద్ 1863, ఉమేష్‌చంద్ర 1892, రవితేజ 2071, ఆకాష్ 2627, శ్రీభవన్ 2759, శివసాయి 3707, శశాంక్ 4621, నిహాష్ 4926, చందన 5003, నందిని 5076, తేజశ్రీ 5134, మణికంఠ రెడ్డి 5812, ధనూష్‌కుమార్ 7649, హర్షవర్ధన్ 7720, అభిలాష్ 8084, లోకేష్ 8754, దీప్తిశ్రీ 9356, కార్తీక్ రెడ్డి 9436, యశ్వంత్ 9528, హేమంత్ 9694 ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వరదరెడ్డి మాట్లాడుతూ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తమ కళాశాల విద్యార్థులు ప్రతి పోటీ పరీక్షల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని ఆయన తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన అధ్యాపక బృందాన్ని, ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సిఈవో సురేందర్ రెడ్డి, డిజిఎం గోవర్ధన్‌రెడ్డి, జోనల్ ఇంచార్జి విజయ్ భాస్కర్‌రెడ్డి, డిన్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ అశోక్, శ్రీనివాస్, బ్రహ్మం, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

# ఎప్‌సెట్ ఫలితాల్లో సత్తా చాటిన కృష్ణవేణి



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఎప్‌సెట్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మ్రోగించి సత్తా చాటారు. జెఈఈ మెయిన్స్, ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన వై. గీతికాశ్రీ 297, టి. మణిచంద్రసాయి 558, టి. కోమలి 969, పి. సిరిమహాలక్ష్మి 974, కె. మహేష్‌బాబు 1899, బి జ్యోత్స్న 2317, పి. భార్గవి 2387, ఎస్‌కె అబ్దుల్ సమద్ 2548, కె. వైష్ణవి 3019, పి. యశస్వి 3182, ఎస్‌కె ఇర్ఫాన్ 3291, ఆర్. సీతారామకృష్ణ 4828, కె. హాసిని 4890, టి. దినేష్ 4924, కె. నవ్యశ్రీ 5411, కె. భావన 5439, డి. స్వప్నిక 5524, కె. కరుణశ్రీ 5556, కె. గ్యానమహేశ్వర్ 5722, ఎస్. సాయిసంజన 6422, ఈ. సుహాస్ 6564, ఎ. సాయినిత్విక 6611, ఎస్‌కె బుశ్ర 7053, మహాతేజ 7353, ఎస్‌కె పాల్ జశ్వ 7728, టి. నికిలేష్ 7800, జి. ద్రోణితశ్రీ 8075, జి. రక్షిత 8175, ఎల్. నాగలక్ష్మి 8360, ఎండి సామియా సామర్ 8538, ఎన్. వివేక్ 8779, బి. రోహిత్ గని 8945, జి. అఖిల 8979, ఎ. భరత్ 9163, టి. కృష్ణవేణి 9514, జి. ప్రవీణ 9519, సృష్టిసాహు 9563, అనుమల భరత్ 9617, కె. మౌనిక 9714, టి. ప్రశాంత్ 9718, ఎ. రోహిత్ 9843 వంటి ఉత్తమ ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకాడమిక్ డీన్ ఏలూరి వంశీ కృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# కొత్తతరహా ఇందిరమ్మ ఇళ్లు..!





- ఇటుకలు, ఇనుము లేకుండా నిర్మాణం
- షేర్‌వెల్ టెక్నాలజీతో ఇంటి నిర్మాణం
- ప్రభుత్వ ధరకే ఇల్లు పూర్తి
- ఆసక్తి చూపుతున్న జనం
- ఇప్పటికే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- తీరనున్న పేదల సొంతింటి కల



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఇల్లు కట్టాలంటే మామూలు ప్రయాస కాదు. సిమెంట్, ఇనుము, కూలీల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ క్రమంలో ఇంటి నిర్మాణ ధరలు సామాన్యునికి అందుబాటులో లేవు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షలు ఇస్తున్నప్పటికీ ప్రస్తుత ముడిసరుకు రేట్లతో ఆ డబ్బులతో ఇంటిని నిర్మించ లేకపోతున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు సరిపోవడం లేదని, మరికొంత పెంచాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి షేర్‌వెల్ టెక్నాలజీ నూతన పద్ధతుల్లో అదే ధరకు ఇందిరమ్మ ఇంటిని సరి కొత్తతరహాలో నిర్మించి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

**కొత్తతరహాలో ఇందిరమ్మ ఇళ్లు...**

పేదలకు గూడు కల్పించాలనే సంకల్పంతో కొత్తతరహాలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో నూతన షేర్‌వెల్ టెక్నాలజీతో కూడిన ఇళ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద నిర్మించారు. ఈ ఇళ్లను లబ్ధిదారులకు చూపించి ఈ తరహా ఇళ్లు తమ ఇష్టపూర్తిగా నిర్మించుకుంటే నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెబుతున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ తరహా ఇంటిని కేవలం 15 రోజుల్లోనే పూర్తి చేసి అందిస్తారు. 30 ఏళ్ల వరకు మన్నిక ఉంటుంది. పెద్దపెద్ద అపార్ట్‌మెంట్లు, విల్లాలు, బహుళ అంతస్తుల భవనాలు దేశవ్యాప్తంగా ఇదే తరహాలో నిర్మాణాలు చేపడుతున్నారు.

**ఇటుకలు, ఇనుము లేకుండా...**

కొత్తపద్ధతుల్లో నూతన ఇళ్లు ఇటుకలు, ఇనుము లేకుండా నిర్మిస్తారు. షెర్‌వెల్ టెక్నాలజీ ద్వారా అల్యూమినియం ఫ్రేమ్‌లు సిద్ధం చేసి వాటిలో కాంక్రీట్ నింపి గోడలు సిద్ధం చేస్తారు. దీంతో ఇటుకలు వాడే పని తగ్గుతుంది. మరో ప్రక్క ఇనుము పెద్దగా ఖర్చు కాదు. అదే విధంగా స్లాబ్ విషయంలో ఇదే తరహా పద్ధతిని పాటిస్తారు. స్లాబ్ లెవల్లో రూఫ్‌కి షీట్ అమర్చి దానిపై ఇనుముతో మామూలు స్లాబ్ వేసేలా నిర్మాణాన్ని చేస్తారు. ఆ తరావ్త 6 అంగులాల మందంలో కాంక్రీట్ వేసి స్లాబ్ పూర్తి చేస్తారు. ఇంటిలోపలి భాగంగా గోడలు నున్నగా ఉండేలా సిద్ధం చేశారు. యూపివిసి గడపలు,తలుపులు,కిటికిలతో సిద్ధం చేస్తారు. దీనికి ప్రభుత్వం ఇచ్చే రూ. 5 లక్షల సరిపోయే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. కాగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం 400 నుండి 600 గజాల్లోనే ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవాలని ప్రభుత్వం చెబుతుండటంతో ఈ కొత్త టెక్నాలజీ అందుకు అనుగుణంగాఉంటుందని పలువురు నిపుణులు వాదన.

**ఆసక్తిచూపుతున్న జనం...**

షేర్‌వెల్ టెక్నాలజీతో ఇంటిని నిర్మించుకునేందుకు ఆయా జిల్లాల్లో జనం ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ విస్తీర్ణంలో అప్పులు చేసి ఇంటిని నిర్మించుకున్నా ప్రభుత్వం నిధులు విడుదల చేయమంటూ తేల్చి చెప్పడంతో తక్కువ సమయంలో అయిపోయే ఇలాంటి ఇంటిని కట్టుకుంటే మేలని అంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వం షేర్‌వెల్ టెక్నాలజీ ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పైలెట్ ప్రాజెక్టు క్రింద నాలుగు జిల్లాల్లో ప్రవేశపెట్టగా ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుండటంతో రాష్ట్రమంతా దీనిని అమలు చేసేందుకు చూస్తున్నారు. ఆసక్తిఉన్న వారు షేర్‌వెల్ టెక్నాలజీ ఇంటిని కట్టుకుంటే ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా నిధులు విడుదల చేస్తుందని హౌసింగ్ కార్పోరేషన్ చెబుతోంది.

**తీరనున్న సొంతింటి కల...**

పక్కా గృహాన్ని నిర్మించుకోవాలనే పేద కోరిక కొత్తరక టెక్నాలజీతో తీరేలా ఉంది. నెలలకు నెలలు ఇంటిని కట్టే పనిలో ఉండకుండా, ఎక్కువ డబ్బులు ఖర్చు చేయకుండా ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే ఇల్లు పూర్తి కానుండటంతో పేదల సొంతింటి కల తీరుతుందని పలువురు నిర్మాణరంగ నిపుణులు అంటున్నారు. దేశంలో బహుళ అతస్తుభవనాలన్నీ ఇదే పద్దతిలో కడుతున్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండటంతో త్వరలో షేర్‌వెల్ టెక్నాలజీతో కూడిన ఇళ్లను నిర్మించేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

## రేపు పాలీసెట్ పరీక్ష.. ఏర్పాట్లు పూర్తి



ప్రజాపక్షం/భద్రాచలం : ఈనెల 13వ తేదిన నిర్వహించనున్న పాలీసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ జాన్‌మిల్లన్ ఆదివారం ఆయన "ప్రజాపక్షం" తో మాట్లాడుతూ మంగళవారం మొత్తం 719 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు జరిగే ఈ పరీక్షకు విద్యార్థులను 1 గం. ముందునుండే పరీక్షా కేంద్రానికి అనుమతిస్తామని చెప్పారు. కానీ ఒక్క నిమిషం ఆలస్యమైనా సెంటర్లోకి అనుమతి లేదన్నారు. హాల్‌టిక్కెట్, హెచ్‌బి పెన్సిల్, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు మాత్రమే తీసుకురావాలని, ఎలాంటి ఎల్రక్ట్రానికి పరికరాలు తీసుకురావడం నిషేదం అన్నారు. హాల్‌టిక్కెట్‌పై ఫోటు సరిగా లేని విద్యార్థులు గెజిటెడ్ ఆఫీసర్ ద్వారా ఫోటోను ధృవీకరించుకోవాలని ఆయన చెప్పారు.

## జిల్లా 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక ఆదివారం జరిగింది. అధ్యక్షులుగా ఎక్బే పాషా, కార్యదర్శిగా అజ్మీర రావరవి ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాదులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డివిజన్ 4వ తరగతి ఉద్యోగుల స ంఘం సమావేశంలో ఈ ఎన్నిక చోటు చేసుకుంది. నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

## భద్రాద్రి వాసికి కవిరత్న పురస్కారం



ప్రజాపక్షం/భద్రాచలం : స్థానిక నివాసి, ఉపాధ్యాయుడు తోటమల్ల సురేష్‌కు కవిరత్న పురస్కారం దక్కింది. ఈ మేరకు ఈనెల 10,11 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో శ్రీ శ్రీ కళావేదిక ప్రపంచ సాహిత్యసంబురాల్లో కవితా గళం వినిపించడంతో నిర్వాహకులు కరవితర్న జాతీయ పురస్కారాన్ని అందించి సత్కరించారు. తోటమల్ల సురేష్ బాబు చర్ల మండలంలోని తేగడ హైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. తెలుగు సాహిత్యంపై కవితలపై ఆయనకు చిన్ననాటి నుండి ఉన్న మక్కువ అటుగా ప్రయాణం చేసేందుకు తోడ్పడింది. దీంతో ఏలూరులో జరిగిన కార్యక్రమంలో గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా పురస్కారాన్ని దక్కించుకున్నారు. స్థానిక ఉపాధ్యాయునిగా కవిరత్న జాతీయ పురస్కారం దక్కడంతో తేగడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పివి రమణతో పాటు పలువురు అభినందించారు. ఇప్పటికే పలు పురస్కారాలని దక్కించుకున్న ఆయన భవిష్యత్‌లో మరిన్ని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# అభివృద్ధి పనులకు ప్రజలంతా సహకరించాలి

**- సిపిఐ నేత ముత్యాల విశ్వనాథం**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు తమవంతుగా సహకరించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. ఆదివారం సిపిఐ ప్రతినిధి బృందం పాల్వంచ మండలంలోని దంతెలబోర, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం, ఒడ్డుగూడెం, నారాయణరావుపేట, నాగారం, జగన్నాధపురం, బసవతారక కాలనీ, సోములగూడెం, లక్ష్మీ దేవిపల్లి, రేగుల గూడెం,తుమ్మలగూడెం, ఉల్వనూరు, మందెరకలపాడు, మొండికట్ట, కిన్నెరసాని, యానంబైలు, పునుకుల, పుల్లాయిగూడెం, ప్రభాత్‌నగర్, పాండురంగాపురం, సూరారం తదితర గ్రామాల్లో పర్యటించి సిసి రోడ్లు, డ్రైన్లు, మంచినీటి పైప్‌లైన్లు, వాటర్ ట్యాంక్‌లు తదితర అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివ రావు చొరవతో ప్రభుత్వం అతిపెద్ద మొత్తంలో కొత్తగూడెం నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పనులే కాకుండా అవసరాన్ని బట్టి ప్రాధాన్యతా క్రమంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. గ్రామాల్లో నెలకొన్ని సమస్యలపై ప్రజలు తమకు తెలియజేస్తే వాటిపై కూడా ఎంఎల్‌కు వివరించి నిధులు మంజూరు చేయించుకుందామని, రాబోయే నాలుగేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్క మౌళిక సమస్య లేకుండా తీర్చుకుందామని చెప్పారు. జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే దానిపై పర్యవేక్షణ చేయాలని, ఎక్కడి ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా వెంటనే ఫిర్యాదులు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్హత లేని గృహనిర్మాణ కార్మికులకు సర్టిఫికెట్ కోర్సు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఎలాంటి విద్యార్హత లేని గృహనిర్మాణ రంగం వారికి నాక్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చేతి వృత్తులు చేసుకుని పెయింటర్స్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, రాడ్‌బెండర్స్, సుతారి మేస్త్రీలకు (రికగ్నేషన్ ఆఫ్ ప్రేయర్ లెర్నింగ్) నాక్ ఆధ్వర్యంలో ఒకరోజు ట్రైనింగ్ ఇచ్చి ధృవీకరణ పత్రం అందించి ఎల్ఎన్‌టి వంటి నిర్మాణ రంగ సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ కాంట్రాక్టులు కూడా అందించే సర్టిఫికెట్ ద్వారా చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. అంతే కాకుండా అవసరాన్ని నాక్ ఆధ్వర్యంలో విదేశాలకు పంపే వీలుంటుందని చెప్పారు. ఆసక్తి గల వారు మంగళవారం సాయంత్రం వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాల కోసం 9704280412 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

**మూడు నెలల ఉచిత ల్యాండ్ సర్వే కోర్స్...**

నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఇంటర్ పూర్తి చేసి వారికి మూడు నెలల పాటు ల్యాండ్ సర్వేయర్ కోర్సు నేర్పించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఆసక్తిగల వారు ఈనెల 15వ తేది లోపు తమ దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గల నాక్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కోర్సు నేర్చుకున్న వారు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ల్యాండ్‌సర్వేయర్లుగా విధులు నిర్వహించేందుకు వీలుంటుందని ,రూ.14500 చెల్లించి ఈ మూడు నెలల కోర్సులో స్త్రీ,పురుష అభ్యర్థులు చేరవచ్చన్నారు. పూర్తి వివరాలకు పై ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చని చెప్పారు.